# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**కొడిపల్లి జనవరి 16 (సిరి న్యూస్)** అక్క పెళ్లి కోసం చేసిన అప్పును ఎలా తీర్చాలని మనోవేదనకు గురై యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కొడిపల్లి లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పల్లె భిక్షపతి కుమారుడు పల్లె కృష్ణ 23 సం,, వ్యవసాయం, సెంట్రింగ్ పని కి వెళ్ళేవాడు గత సంవత్సరం అక్క పెళ్లి కోసం తెలిసిన వారి దగ్గర, బంధువుల దగ్గర అప్పులు తెచ్చాడు. అప్పులు తిరిగి చెల్లించాలన్న ఉద్దేశంతో వ్యవసాయం చేయాలని మరికొంచెం అప్పులు వెచ్చించి పొలంలో బోరు వేయగా అది ఫెయిల్ కావడంతో కృష్ణ గత కొన్ని రోజులుగా మనోవేదనకు గురయ్యాడు . దీంతో గురువారం ఉదయం పొలం దగ్గరికి వెళ్లిన కృష్ణ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. అందరితో కలుపుగోలుగా ఉండే కృష్ణ చిన్న వయసులో అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

# ఒకరికి జైలు శిక్ష, 23 మందికి జరిమానా

**సిద్దిపేట, జనవరి 16 సిరి న్యూస్ :** సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మందికి కోర్టు రూ.56 వేల రూపాయల జరిమానా ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో, రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 23, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయడంతో మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు వచ్చిందని సీఐ తెలిపారు. గురువారం సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, ముందు హాజరుపరచగా విచారణ చేసి 23 మందికి 56వేల రూపాయల జరిమాన విధించారు. ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఫర్టిలైజర్ షాపులలో డీఏఓ తనిఖీలు

**చిలిపిచేడ్ జనవరి 16 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల పరిధిలో గల ఫర్టిలైజర్ దుకాణాలలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నకిలీ పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు అమ్మిన ఎడల తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని షాప్ యజమానులను హెచ్చరించారు. నిర్ణీత ధరలో అమ్మకాలు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.






# మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్
- ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా

**సిద్దిపేట, జనవరి 16 (సిరి న్యూస్)** మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఉపాధి హమీ పథకం పనులు చూపించాలని,ఇందిరమ్మ అమృత భరోసా పథకాన్ని వర్తింప చేయాలని, అర్ అండ్ ప్యాకేజిని అమలు చేయాలని అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని డిమాండ్ చెస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గురువారం గజ్వేల్ ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అర్డీఓకు వినతిపత్రం అందించారు. ఈ సందర్బంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు భూ సేకరణ చట్టం 2013 చట్టం ప్రకారం అర్ అండ్ అర్ ప్యాకెజి అందని కుటుంబాలకు అందివ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 600 మందికి అర్ అండ్ ప్యాకెజి అమలు చెయలేదన్నారు.దాదాపు 800 మంది ఒంటరి మహిళలకు అర్ అండ్ అర్ ప్యాకెజి అమలు చేయకుండా గత ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 1000 మంది నిర్వాసితులకు ప్లాట్లను కేటాయుంచలేదని,400 మందికి ప్లాట్లకు పొజిషన్ చూపించలేదన్నారు .మరో 400 ఎకరాలకు నష్టపరిహారం నేటికి అందించలేదన్నారు.. 18 సంవత్సరాలు నిండిన కొంత మంది వయోజనులకు సైతం అర్ అండ్ అర్ ప్యాకెజిని అమలుచేయలేదన్నారు.123 జిఓ ప్రకారం బలవంతంగా భూములు స్వాధీనం చెసుకున్నప్పటికి రైతులకు రుణమాపి అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటె ఉద్యమాన్ని ఉధృతం చెస్తామని హెచ్చరించారు.

## ఎర్రవల్లి పంచాయతీ కార్యదర్శికి పనికోసం దరఖాస్తు

ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా అనంతరం నిర్వాసిత కాలనీలో ని ఎర్రవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామికి డిబిఎఫ్ అధ్వర్యంలో 91 మంది కూలీల సంతకాలతో పనికి దరఖాస్తు లు సమర్పించారు. జాబ్ కార్డు లు మా వద్ద మా పనులు ఎక్కడ...పనులు కల్పించాలని,ఇందిరమ్మ అమృత భరోసా పథకం కింది నిర్వాసితులకు 12 వేల ఆర్థిక సహాయం అందించాలని,అర్ అండ్ ప్యాకెజి అమలు చెయాలని నినాదాలు చేశారు.

# జీతభత్యాలు వెంటనే విడుదల చేయాలి

- మున్సిపల్ కార్మికుల ధర్నా

**రామయంపేట జనవరి 16 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గురువారం రోజు మున్సిపల్ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ కట్ కావడం లేదన్నారు.అదేవిధంగా పెండింగ్ ఉన్న కార్మికుల జీతాలు సరైన సమయంలో బ్యాంక్ ఖాతాలో జమ కావడం లేదన్నారు.దాంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపో యారు .మున్సిపాలిటీలో ప్రతి నెల కార్మికుల జీతాలు ఐదవ తేదీ లోపు బ్యాంకులో జమ చేయాలన్నారు. కార్మికులకు యూనిఫాంలు సబ్బులు, నూనెలు, షూస్,మాస్కులు,గ్లౌజులు కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కార్మికులు పనిచేస్తున్న కనీసం వారిని గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.నేటి వరకు 16 రోజులుగా కార్మికులు ధర్నా చేస్తున్నప్పటికిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను తెలుసుకొని వెంటనే పెండింగ్ లో ఉన్న జీతభత్యాలు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**సిద్దిపేట రూరల్, జనవరి 16 సిరి న్యూస్** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన సిద్దిపేట గ్రామీణ మండలం రాఘవాపూర్ శివారులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, సిద్దిపేట రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట పట్టణానికి చెందిన గ్యాదరి రాజశేఖర్(38) రాఘవాపూర్ గ్రామంలో గురువారం జరిగిన బంధువు అంత్యక్రియలకు వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై సిద్దిపేటకు బయలు దేరాడు. ఈ క్రమంలో గ్రామ శివారులోకి రాగానే కారుద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. దీంతో రాజశేఖర్కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కుసమాచారం ఇవ్వడంతో వెంటనే సిబ్బంది అక్కడికి కి చేరుకొని క్షతగాత్రుడిని సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఆపాటికే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలికి చేరుకొని ఘటన తీరును పరిశీలించారు.



